జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 13-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 273 పేజీలు: 4 వెల : రూ.7



# ఎచ్చెర్లలో..
# కలప దందా...!

* అధికారుల కళ్ళుగప్పి అక్రమ నిల్వలు
* కలప స్మగ్లర్లతో వ్యాపారుల కుమ్మక్కు
* సామిల్లులు, టింబర్ డిపోల్లో అనుమతి ధ్రువపత్రాలు లేని కలప
* జిల్లా నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ కలప దిగుమతి
* సామిల్లులపై నిఘా పెట్టని సంబంధిత శాఖ అధికారులు
* జిల్లాలో కలప డిపోలపై తనిఖీలు కరువు
* అటవీ సమీప గ్రామాల్లోనూ లెక్కలేనన్ని కలప నిల్వలు

**శ్రీకాకుళం, మార్చి 12 (వార్త):** జిల్లాలో టేకు కలప అక్రమ దందా యథేచ్ఛగా సాగుతునే ఉంది. పలు ప్రాంతాల్లో భారీగానే కలప అక్రమ నిల్వలు ఉన్నాయి. కలప వ్యాపారం చేసే పలువురు వ్యాపారులతో కలప స్మగర్లకు సత్సంబంధాలు ఉండటంతో జిల్లాలోని అటవీ ప్రాంతాల నుంచి చెట్లను నరికి అక్రమంగా కలపను తీసుకురావడమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి ఎలాంటి అనుమతి ధ్రువపత్రాలు లేకుండానే కలపను దిగుమతి చేసుకుంటూ నిల్వలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లాలోని పలు శామిల్‌లు, టింబర్ డిపోల్లో భారీగానే కలప అక్రమ నిల్వలు ఉన్నప్పటికీ వాటిపై సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## శామిల్‌లపై తనిఖీలేవీ..

జిల్లాలో శామిల్‌లపై అధికారుల తనిఖీలు కరువయ్యాయి. ప్రధానంగా శ్రీకాకుళం, ఎచ్చెర్ల, కొత్తూరు డివిజన్‌లోని ఆయా గ్రామాల్లో వందలాది సంఖ్యలో కలప వ్యాపారం చేసే శామిల్‌లు, టింబర్ డిపోలు, వడ్రంగి ఖర్కానాలు ఉన్నప్పటికీ వాటిపై అధికారులు తనిఖీలు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వినబడుతున్నాయి. అటవీ సమీప ప్రాంతాల్లో, గ్రామాల్లోనే సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారే తప్ప కలప వ్యాపారం చేసే శామిల్‌లలో ఎందుకు తనిఖీలు చేయడం లేదనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. జిల్లాలో 38 శామిల్‌లు, సుమారు 19 టింబర్ డిపోలతో పాటు చాలా వరకు వడ్రంగి ఖర్కానాలు ఉన్నాయి. వీటన్నింటిని స్థానికంగా ఉండేవారు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడిన వారు ఈ వ్యాపారం ఎక్కువగా కొనసాగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ వ్యాపారంలోనే మునిగి తేలడంతో కలప దందాను జోరుగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి శామిల్‌లపై అధికారులు తనిఖీలు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.



## అనుమతి ధ్రువ పత్రాలు లేకున్నా టేకు కలప దుంగల నిల్వలు..

జిల్లాలోని కలప వ్యాపారం చేసి పలు శామిల్‌లలో, టింబర్ డిపోల్లో, వడ్రంగి ఖర్కానాలో అటవీశాఖ అనుమతి ధ్రువపత్రాలు లేకుండానే భారీగానే కలప దుంగల నిల్వలు ఉన్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. అటవీశాఖ నిబంధనల ప్రకారం అధికారులు ఇచ్చిన అనుమతి మేరకే టేకు చెట్లను, ఇతర కలప చెట్లను నరకాల్సి ఉంటుంది. నరికిన తరువాత అటవీశాఖ అధికారులు ఆ కలపను పరిశీలించి ఆయా కలప దుంగలకు ప్రత్యేక నెంబర్‌లు ఇవ్వడంతో పాటు ధ్రువ పత్రాలను జారీ చేస్తారు. అప్పుడు ఆ కలపను అధికారికంగా వ్యాపారులు తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ జిల్లాలోని చాలా సామిల్‌లలో, టింబర్ డిపోలలో, వండ్రంగి కార్కానాలలో అటవీశాఖ అధికారులు మార్కు వేసిన కలపదుంగల కంటే మార్కు వేయని కలప దుంగలే ఎక్కువగా కన్పిస్తాయి. ఇలాంటి అనుమతి లేనటువంటి కలప నిల్వలు భారీగానే ఉన్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. శామిల్‌లలో, కలప వ్యాపారం చేసే ఖర్కానాలో అటవీ, పోలీసుశాఖ అధికారులు తనిఖీలు చేస్తే భారీగా అక్రమ కలప నిల్వలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కలప వ్యాపారులు స్మగ్లర్లతో మిలాఖత్ అయి కలప అక్రమ దందాను జోరుగా సాగిస్తూ వస్తున్నారు. అటవీ సమీప ప్రాంతాలు, గ్రామాల్లో కొందరిని మచ్చిక చేసుకొని కలపను అక్రమంగా సరఫరా చేయిస్తూ వస్తున్నారు. రాత్రి వేళలో అడవుల్లో ప్రవేశించడం, చెట్లను నరకడం రాత్రికి రాత్రే అటవీ ప్రాంతం నుంచి సరిహద్దు గ్రామాలకు తరలించి రహస్య ప్రాంతాల్లో దాచి ఉంచుతున్నారు. కొన్ని రోజుల తర్వాత కలపను రహస్యంగా కలప వ్యాపారులకు చేరవేస్తూ కోట్ల రూపాయల్లో అక్రమ దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

## భారీగానే కలప అక్రమ నిల్వలు

జిల్లాకు జాతీయ రహదారి, అంతర్ రాష్ట్ర సరిహద్దు రహదారులు ఉండటంతో అక్రమంగా కలప జిల్లాకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా జిల్లాలో పలుచోట్ల భారీగానే కలప అక్రమ నిల్వలు ఉన్నాయని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాల్లోనూ, ఇంటీరియల్ డేకరేషన్‌లోనూ ప్రధానంగా కలపని ఉపయోగిస్తున్నారు. కలప సామగ్రీలకు, వస్తువులకు మార్కెట్‌లో భలే డిమాండ్ ఏర్పడుతోంది. దీంతో టేకు కలప వ్యాపారం చేసే వ్యాపారులకు చేతినిండా పని దొరుకుతుండటంతో కలప అక్రమ దిగుమతికి పన్నాగాలు పన్నుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కలప సామగ్రి, వస్తువులు తయారు చేసే సామిల్‌లు, టింబర్ డిపోలు, వడ్రంగి పనులు చేసే ఖర్కానా లాంటిలో చాలానే సంబంధిత అటవీశాఖ నుంచి ఎలాంటి ధ్రువ పత్రాలు లేనటువంటి కలప దుంగలు భారీగానే నిల్వ ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని కొందరు శామిల్‌లు, టింబర్ డిపో, వడ్రంగి ఖర్కానాలకు చెందిన వ్యాపారులు కలప స్మగ్లర్లతో సత్సంబంధాలు పెట్టుకుంటూ కలపను అక్రమంగా దిగుమతి చేసుకుంటున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. అంతే కాకుండా అటవి సమీప ప్రాంతాలు, గ్రామాల్లో భారీగానే కలప నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మెకట్రానిక్స్‌లో ఉద్యోగాలకు శిక్షణ

**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):** ఆసక్తి ఉన్న యువతకు జర్మనీ భాష నేర్పించి మెకట్రానిక్స్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యు సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. '2కామ్స్' సంస్థతో కలిసి ఏపీఎస్ఎస్‌డీసీ ఈ శిక్షణను నిర్వహిస్తోందని తెలిపారు. స్కిల్డ్ మెకాట్రానిక్స్ జాబ్ కొరకు డిగ్రీ/డిప్లొమా ఇన్ మెకాట్రానిక్స్/ఎలక్ట్రికల్/ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన 18 నుంచి 40 సంవత్సరాల వయోపరిమితి కలిగి సంబంధిత శాఖలో కనీసం 3 సంవత్సరాల అనుభవం గల స్త్రీ, పురుష అభ్యర్థులకు 6 నెలలపాటు ఏ1, ఏ2, బి1 వీసా ప్రాసెసింగ్ కు సంబంధించిన శిక్షణ ఇచ్చి నెలకు 2800 నుంచి 3600 యూరోలు ( రూ.2,52,658నుంచి రూ.3,24,846/-) జీతంతో ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తారు. వీసా, ఫ్లైట్ చార్జీలు మరియు ఇన్సూరెన్స్ సంస్థవారు భరిస్తారు.

ఆసక్తి ఉన్న వారు ఈనెల 25 లోపు https://naipunyam.ap.gov.inద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నైపుణ్య శిక్షణ విశాఖపట్నం, విజయవాడల్లో నిర్వహిస్తామని తెలిపారు.

# ఇళ్ల లబ్ధిదారులకు అదనపు సాయం



**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):** స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. ప్రభుత్వం జీఓఆర్టీ నెంబర్ 9 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకాల క్రింద ఇప్పటికే ఇళ్ళు మంజూరు చేయబడి, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి లబ్ధిదారులకు సహాయం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50,000, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75,000, పీవీటీజీ లబ్ధిదారులకు రూ. 1,00,000 అదనంగా ఇంటి నిర్మాణం కోసం అందించనున్నామన్నారు. ఈ ఆర్థిక సహాయం 10.12.2024 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుంది. "పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ అదనపు ఆర్థిక సహాయం లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడుతుంది" అని చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత బిల్లులను వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు. అధికారులు కూడా ప్రజా ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే నెలాఖరు నాటికి 12,685 గృహాలు పూర్తి చేయాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికే ఈ అదనపు ఆర్థిక లబ్ధి వర్తిస్తుంది. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేస్తారు. "లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటీస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలి" అని కలెక్టర్ అన్నారు. విలేకరుల సమావేశంలో హౌసింగ్ పీడీ నగేష్ కూడా ఉన్నారు.



## మొదలవలస వివాహానికి హాజరైన సూరిబాబు

**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):**మొదలవలస రమేష్ కుమారుడు వివాహానికి పీయూసీ చైర్మన్ కూన రవి, టీడీపీ నేతలు కలమట వెంకటరమణ, విభూతి సూరిబాబు బుధవారం హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ కాశీ విశ్వనాథ్ మృతి



**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):** సీనియర్ జర్నలిస్ట్ బలగ కాశీ విశ్వ నాథ్ మృతి చెందారు. కొద్ది రోజులుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ బుధవారం శ్రీకాకుళం రిమ్స్‌లో మరణించారు. హైదరాబాదులో వి6 న్యూస్ ఛానల్. స్టూడియో ఎన్ ఛానల్ రిపోర్టర్‌గా విధులు నిర్వహించి సమాజానికి మేల్కొల్పే వార్తలు అందించి పలువురు మనల్ని పొందాడు. అనంతరం సొంత పత్రిక ఏర్పరచుకొని సంపాదకుడుగా ఉంటూ వర్కింగ్ జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాశీ విశ్వనాథ్ మరణం తీరని లోటని పలువురు జర్నలిస్టులు సంతాపాన్ని తెలిపారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

**రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు**



**శ్రీకాకుళం/పాతపట్నం, మార్చి 12(వార్త):** విధి నిర్వహణలో అలసత్వంవహిస్తే ఉపేక్షించేది లేదు, పోషక విలువలతో కూడిన్న ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు వాహనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వం పాఠశాలలు రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు పర్యటనలో ముందిగా పాతపట్నం మండలం బూరగాం లో రేషన్ షాప్, ఏండియు వాహనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సంబందిత రికార్డుల నిర్వహణ పై అసంతృప్తితి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వం ఉన్నత పాఠశాలను సందర్శించి వారికి అందజేస్తున్న మధ్యాహ్న భోజన వంటకాల నాణ్యతను పరిశీలించి విద్యార్థినిలతో ముచ్చటిస్తూ ప్రతీ రోజు అందజేస్తున్న ఆహారం పై ఆరా తీశార. పాఠశాలలో పిల్లలకు మధ్యాన్నం అందజేజేస్తున్న ఆహారం రుచికరంగా లేకపోవడంపై, అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న సంబందిత రికార్డుల నిర్వహణ పై అసంతృప్తితి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట ఫుడ్ కమిషన్ సభ్యులు బి కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందనని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ సనపల కిరణ్ కుమార్, సిఎస్డిటి ప్రసాద్ రావు, చక్రవర్తి, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యం శా, తూనికలు కొలతలు శాఖ, ఎండియూ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రౌతు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవలతో ఆత్మసంతృప్తి



**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):** సేవలతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ పైడి సింధూర అన్నారు. అల్లినగరానికి గ్రామానికి చెందిన గేదెల చిన్నారావు అనే నిస్సహాయ వికలాంగునకు చక్రాల కుర్చీతోపాటు మూడు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు స్థానిక సింధూర హాస్పి టల్ ప్రాంగణంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉండే వారిని ఆదుకోవటం అందరి బాధ్యతని, ప్రతి రోజు ఏదో ఒక సేవలో ఉంటున్న నంది. ఉమాశంకర్ కు అభినందనాలన్నారు. అల్లినగరానికి చెందిన అల్లంశెట్టి. సంతోష్ వీరి కుటుంబ దీనస్థితిని, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది.ఉమా శంకర్ కు తెలపగా స్పందించిన ఉమా, తమ ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ మిత్రబృందం అందించిన సహకారంతో వీరి కుటుంబానికి అండగా నిలిచామని, వీరి కుటుంబానికి అండగా ఉండాలనుకునేవారు ఫోన్ పే ( 9949900427 ) ద్వారా సహాయమందించాలన్నారు. అనంతరం బాధితుడు దాతలైన కొవగాన వాసు, సుసరాపు శ్రీలతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నిర్వాహకుడు అల్లంశెట్టి. సంతోష్, దాతలు కొవగాన.వాసు, మిత్రుడు కొవగాన. శంకర్రావు, ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ ప్రతినిధులు నంది. ఉమా శంకర్, బి. జగదీశ్, పొడుగు. చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తయ్యేదెప్పుడు?



**నందిగాం, మార్చి 12(వార్త):** ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ఎప్పుడు పూర్తి చేస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు కే మోహన్ రావు ప్రశ్నించారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం నందిగామలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆఫ్షోర్ రిజర్వాయర్ 2007లో ప్రారంభించి నేటికి 18 సంవత్సరాలు పూర్తయినప్పటికీ చాపర నుండి రేగులపాడుకు 13 కిలోమీటర్లు కనీసం అందులోసగం కూడా పూర్తి చేయలేదని శ్రీకాకుళం జిల్లా పట్ల నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనమని వారు విమర్శించారు.

2007లో 127 కోట్లు అంచనా వ్యయమైతే నేడది ఎనిమిది వందల యాభై రెండు కోట్లకు పెరిగిందని వారు అన్నారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్కు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఎందుకు తగిన నిధులు కేటాయించలేదో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్కు కనీసం 500 కోట్లు రూపాయలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో మొక్కుబడి కేటాయింపులు పాత పనులకు బిల్లులకే సరిపోతుందని వారు అన్నారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తయితే మెలియాపుట్టి మండలంలో 3,890 ఎకరాలు పలాస మండలం లో 6,800 ఎకరాలు నందిగామ మండలంలో 12,090 ఎకరాలు, టెక్కలి మండలంలో 1,820 ఎకరాలు మొత్తం 24,600 ఎకరాలు భూమికి సాగునీరుతో పాటుగా పలాస కు త్రాగునీరు ఇవ్వవచ్చని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లా పట్ల నిర్లక్ష్యమే నిధులు కేటాయించక పోటానికి కారణమని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు.జిల్లాలో గిరిజన ప్రాంతాన్ని ఐదవ షెడ్యూల్ లో చేరచాలి, ఐటిడిఎ ను ఏర్పాటు చేయాలి. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు .సిపిఎం నాయకులు పాళిన సాంబమూర్తి, హనుమంతు ఈశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

## ముకుందపురంలో రీసర్వేపై సమావేశం

**మందస, మార్చి 12(వార్త):** మందస మండలంలోని కొత్తపల్లి పంచాయతీకి సంబంధించి జరిగిన రీసర్వేలో భూసమస్యలు ఏర్పడ్డాయి. రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొత్తపల్లి పంచాయతీలోని ముకుందపురంలో అధికారులు రీసర్వే సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రైతులు తమ సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేశారు. రీసర్వేతో భూములు తగ్గిపోయాయని కొందరు, కొత్తగా సమస్యలు ఏర్పడ్డాయని ఇంకొందరు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓ జి. వెంకటేశ్ విని, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం భైరిసారంగపురం, పితాతొళి గ్రామాలను వారు సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, డీటీ కింతలి రామకృష్ణ, ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ రఘురాంపండా, మండల సర్వేయర్ బొడ్డపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కారుణ్య నియామక పత్రాలు అందజేత

**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):**కారుణ్య నియామకం కింద పలువురికి జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ బుధవారం నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగం పొందిన వారిలో పాలక దమయంతి, మక్క అప్పల నాయుడు , లండ కోటేశ్వరరావు ఉన్నారు. వీరు చక్కగా నిబద్ధతతో పని చేస్తూ, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యానికి మంచి పేరు, ప్రతిష్టలు తేవాలని ఆమె ఆకాంక్షించారు. జడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా, సెక్షన్ పరిపాలనాధికారి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.





## మడ్డువలసలో గల్లంతైన బాలిక మృతదేహం లభ్యం

**వంగర, మార్చి 12(వార్త):**మడ్డువలస ప్రాజెక్టు కుడికాలువలో గల్లంతైన బాలిక శైనీ మృతదేహం బుధవారం లభ్యమైందని ఎస్ఐ షేక్ శంకర్ వెల్లడించారు. కుడి ప్రధాన కాలువలో మంగళవారం తల్లీ ఇరువురు పిల్లలు దూకిన ప్రదేశానికి చేరువలోనే కనుగొన్నామని తెలిపారు. మంగళవారం సాయంత్రం ఇద్దరుపిల్లలతో సహా కళింగ శ్రావణి ఆత్మహత్యకు యత్నించిన విషయం విదితమే. ఈ ఘటనలో శ్రావణి, కుమారుడు సిద్దును కాపాడిన విషయం తెలిసిందే. గల్లంతైన శ్రావణి కుమార్తె శైని మృతదేహాన్ని పోలీసులు గుర్తించి, పోస్టు మార్టం కోసం రాజాం ప్రభుత్వాసుపత్రితరలించారు. అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మారని వైకాపా నాయకుల తీరు



**మందస, మార్చి 12(వార్త):** ఘోర ఓటమికి గురైనప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ నాయకులు తీరు మారడంలేదని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఔగాన ఈశ్వరరావు అన్నారు. మందస మండలంలోని సొండిపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత పోరు పేరుతో ఆ పార్టీ నాయకులు తీరు చూస్తుంటే ఏమీ మారినట్టు కనిపించడం లేదన్నారు. అధికారం పోయాక చదువుకునే విద్యార్థులను రోడ్లపైకి ఎక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో బూతులు మాట్లాడడంతో పాటు అవినీతిలో కూరుకుపోయిన నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పి, 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. మీకు, మీ నాయకుడికి సిగ్గులేదని, గత ఐదేళ్లలో రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. మీరు చేసే రాజకీయాలు మీ వెనుక తిరిగే వాళ్లకైనా ఉపయోగపడాలని, అనవసరం విద్యార్థులను రోడ్లపైకి ఎక్కించడం జరికాదన్నారు. ఇప్పటికైనా మీరు మార్పు రావాలని, నీతిగా రాజకీయాలు చేయాలని సూచించారు.

## గిరిజన జీవితాల్లో 'నవోదయం' వెల్లి విరియాలి



**మందస, మార్చి 12(వార్త):** గిరిజనుల్లో మార్పు రావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, దీనిలో భాగంగానే నవోదయం 2.0 కార్యక్రమం చేపట్టినట్టు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ డి.శ్రీకాంత్రెడ్డి(శ్రీకాకుళం) అన్నారు. మందస మండలంలోని గిరిజన ప్రాంతమైన కొండలోగాంలో నవోదయం 2.0 చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాటుసారా తయారీ, అమ్మకం చేయవద్దని కోరారు. నాటుసారా తయారీతో పాటు సేవనం కూడా చేస్తుంటారని, దీంతో వారి కుటుంబాలు సర్వ నాశనం అవుతాయన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన చట్టాలతో కేసుల్లో చిక్కుకుంటే చాలా నష్టం జరుగుతుందన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలు, తాగడంతో శారీరంగా, ఆరోగ్యపరంగా, ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. వారి కుటుంబాలకు అన్యాయం జరుగుతోందన్నారు. గిరిజనుల్లో పరివర్తన రావాలని తీసుకురావాలని ఎన్నో చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజనులు నవోదయం చెందాలని ఆకాంక్షించారు. సోంపేట సీఐ, దత్తత అధికారి కె.బేబీ మాట్లాడుతూ ఎవరిపై మాకు కోప, తాపాల్లేవన్నారు. ఉద్యోగరీత్యా పని చేస్తున్నామన్నారు. గిరిజనుల జీవితాలు మార్పు చెందాలంటే నవోదయం 2.0 వికసించాలన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలపై దాడులు చేస్తూనే.. దీంతో కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మందస తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీఓ నడిమింటి రమేష్ నాయుడు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.మురళీకృష్ణనాయుడు, మందస ఎస్ఐ కె. కృష్ణప్రసాద్, కొండలోగాం సర్పంచ్ సవర రోజా, ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్లినిక్స్ నడుపుతున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోండి

**కొత్తూరు, మార్చి 12 (వార్త) :** ప్రైవేటు క్లినిక్‌ల్లో సేవలందిస్తున్న కొత్తూరు ప్రభుత్వ వైద్యులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సమగ్ర దర్యాప్తు జరిపి, చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ బుధ వారం డిమాండ్ చేశారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో ఉన్న పలు గ్రామాలకు, పలు గిరిజన గ్రామాలకు ఈ ఆసుపత్రి ఆధారం. ఇక్కడి ప్రజానీకానికి మెరుగైన వైద్యం అందివ్వాలని, వైద్యులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. లేకుంటే మండల ప్రజల పక్షాన సి.పి.ఎం ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# చెరబట్టారు



**-ఎర్రచెరువు కప్పేసి అనధికారిక వెంచర్**

**-చోద్యం చూస్తున్న అధికారులు**

**-భారీ స్థాయిలో ముడుపులు**

**చేతులు మారాయని ఆరోపణలు**

**-పలాసలో రెచ్చిపోతున్న 'భూ' బకాసురులు**

**పలాస, మార్చి 12(వార్త):** పలాసలోని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో ఉన్న డబ్బాల (ఎర్ర) చెరువు ను కొంతమంది అక్రమార్కులు గ్రావెల్ వేసి కప్పేసారని, అనధికారిక లేఔట్ ను వేసి విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం. ఎర్రచెరువు కి ఓ వ్యక్తి పేరున పట్టా కూడా రెవెన్యూ అధికారులు అప్పట్లో ఇచ్చేశారని బోగట్ట. ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోయిందని ఆరోపణలు వస్తున్నాయి.

### పట్టా కాస్త జిరాయితీ ..

భూమిగా రెవెన్యూ అధికారుల అండదండలతో రికార్డులు ట్యాంపరింగ్ చేసి జిరాయితీ భూమిగా మార్చేసినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో ఓ మూలన పడి ఉన్న ఈ డబ్బాల చెరువు పై కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమంది అక్రమార్కులు కన్నుపడింది. యథేచ్ఛగా రాత్రి వేళల్లో గ్రావెల్ వేసి చెరువు కప్పేశారు. వెంచర్ వేసేందుకు ఓ పదిమంది అక్రమార్కులు వేసేందుకు నాల టాక్సు లు కూడా పూర్తి చేసినట్లు తెలుస్తుంది. రెవిన్యూ రికార్డులో ఉన్న చెరువును జిరాయతి భూములుగా క్రింది స్థాయి రెవిన్యూ అధికారులు అండదండలతో మార్చేసినట్లు తెలుస్తోంది. భూముల ధరలు అమాంతంగా పెరగడంతో సుమారు రూ. 50 కోట్లు ధర పలుకుతున్నట్లు భోగట్టా. అక్రమార్కుల కబంధ హస్తాల్లో మగ్గుతున్న దీనిని కొంతమంది బడా నాయకులు బిట్లు వేసి విక్రయించేందుకు చకచకా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ వెంచర్ కు లే అవుట్ నిబంధనలు తుంగలో తొక్కేశారని తెలుస్తోంది. అనాధికారిక లేఔట్ కు సుడా అప్రూవల్ లేనప్పటికీ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో అక్రమ వ్యాపారుల పంట మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే చెరువులు, అసైన్డ్ భూములు కొండ కాలులు గుట్టు చప్పుడు కాకుండా మాయమైపోతున్నట్లు తెలుస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పాత కోర్టు ఎదురుగా ఉన్న ఈ డబ్బాల చెరువు మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతీయులందరీ అందరికీ తాగునీటి వనరుగా ఉండేది. అలాంటి చెరువును కప్పేసి రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి కోట్లాది రూపాయలు అర్జించేందుకు ల్యాండ్ మాఫియా పడగ విప్పుతోంది. ఇప్పటికే కొండ కాలువలు ప్రభుత్వ పోరంబోకు, అసైన్డ్ భూములు అక్రమార్కుల వశమై పలాస చాలావరకు రూపు కోల్పోయింది. ఈ ప్రాంతీయులకు తాగు నీటి వనరైన డబ్బాల చెరువు కనుమరుగై పోవడంతో నీటి వనరులు లేక మున్సిపాలిటీ ప్రజలు అల్లాడుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూములు కొట్టేస్తున్న బడాబాబులపై అధికారులు ఉదాసీనతతో వ్యవహరించడంతో మరి కొద్దిరోజుల్లో కొండలు, గుట్టలు, చెరువులు పూర్తిస్థాయిలో మాయమైపోతాయని ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అనధికార వెంచర్లు వేస్తున్న అక్రమార్కుల భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు. వెంచర్లు వేసేందుకు ప్రభుత్వ నిబంధన మేరకు 30 అడుగుల రోడ్లు, 40 శాతం పార్కింగ్ ప్లేస్ ఉండాల్సిన నిబంధనలు ఉండగా కనీసం నిబంధనలు కూడా ఈ వ్యాపారులు పాటించడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ భూ విక్రతులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## పశువులకు గాలికుంటువ్యాధి నివారణా టీకాలు



**మందస, మార్చి 12(వార్త):** జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మందస పట్టణంలో మందస, హరిపురం పశువైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి ఆధ్వర్యంలో పాడి పశువులలో గాలికుంటువ్యాధి నివారణా టీకాలు ఎఫ్ఎండీసీపీ(ఎఫ్ఎండీసీపీ) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. పాడి పశువులలో గాలికుంటువ్యాధి అత్యంత ప్రమాదకరమని, పాడి రైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 1వ తేది నుండి 30 వ తేది వరకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా వేస్తున్న ఈ గాలికుంటువ్యాధి నివారణా టీకాలను తప్పనిసరిగా తమ పశువులకు వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి వైరస్ వల్ల సోకుతుందని, ఇది అంటువ్యాధి కనుక ఒక పశువునుండి మరో పశువుకు కలుషిత నీరు, మేత వలన సోకుతుందని తెలియజేసారు. వ్యాధి బారిన పడిన పశువు తీవ్ర జ్వరం తో బాధపడుటుంటుంది. నోటిలో మరియు కాళ్ళ గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయి. నోటినుండి తీగలుమాదిరి చొంగ కారుతూ తిండి మాని నీరసిస్తాయి. వ్యాధి బారిన పడిన పశువులలో పాలదిగుబడి తగ్గడం, చూడిపశువులు ఈసుకుపోవడం, పనిసమర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పశువులు చనిపోయి రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తెలియజేసారు. మండలం లో గల అన్ని గ్రామాలలో ఈ వ్యాధి రాకుండా వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేస్తున్నామని కనుక పాడిరైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ, పశుసంవర్ధకశాఖ సిబ్బంది ద్వారా వేస్తున్న ఈ టీకాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ధర్మేంద్ర, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, కళ్యాణ్, లక్ష్మి, హరికృష్ణ , నేతాజీ, పార్వతి, రాజ్యలక్ష్మి, మురళి, ఇంతియాజ్, ఉమా, నిత్యనందం, పాడిరైతులు పాల్గొన్నారు.



## చంద్రబ్రాబును, లోకేష్‌ను కలిసిన గ్రీష్మ

**వంగర, మార్చి 12(వార్త):** కావలి గ్రీష్మ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును, రాష్ట్ర ఐటీ విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఆమె చంద్రబాబు కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. మంత్రి లోకేష్ బాబు కార్యాలయంలో ఆయన్ని కలిపుష్పగుచ్ఛాన్ని అందజేశారు. గ్రీష్మకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.



# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**పలాస, మార్చి 12(వార్త):** వైసీపీ ఆశయాలను ప్రజలకి తీసుకెళ్లవలసిన బాధ్యత వైసీపీ కార్యకర్తలపై ఉందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. వైసిపి పార్టీ 15వ ఆవిర్భవ దినోత్సవ ప్రగతి భవన్ లో మాజీ మంత్రి మాజీ మంత్రి ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కోటం ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. వైసిపి కార్యకర్తలంతా పార్టీ బోలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, పార్టీ పూర్వ వైభవానికి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పనిచేసి ముందుకు సాగాలని కోరారు. అనంతరం వైయస్సార్ స్క్వేర్ వద్దకు చేరుకుని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు శిస్టు గోపి, అంబటి ఆనంద్, వైసీపీ మండల అధ్యక్షులు దువ్వాడ రవి, ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పైన వెంకటరమణ ( చిట్టి), మండల అధికార ప్రతినిధి ఎంపీటీసీ దుర్యోధన, మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణారావు, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. .

**ఆమదాలవలస, మార్చి 12(వార్త):** వైసీపీ పాలనలో జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొత్తదారులు తొక్కిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన కోసం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమించారన్నారు. దేశంలోనే తొలిసారి సంక్షేమ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని తమ్మినేని చెప్పారు. పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన, రైతు భరోసా, కాపు నేస్తం, వాహన మిత్ర, మత్స్యకార భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు చేకూర్చారని తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పాలను ప్రజల ముందుకు తీసుకొచ్చారన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడం జరిగిందని, నేరుగా లబ్ధిదారులు ఖాతాలో సంక్షేమ పథకాల ఫలాలు జమ అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**ఇచ్ఛాపురం, మార్చి 12(వార్త):** వైస్సార్సీపీ 15 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. బస్టాండ్ లో వైస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ,జిల్లా పరిషత్ చైర్పర్సన్ మరియు నియోజకవర్గ సమన్వయ కర్త పిరియా విజయ, ఎంపీపీ బోర పుష్ప ,సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి ,ఉలాల భారతీ దివ్య, ఇప్పిలి లోలాక్షి ,నిమ్మల దాసు, బర్ల నాగు ,పైల దేవదాసు రెడ్డి, కాళ్ల సత్యం, పరపటి కోటి, ధర్మతేజ తార కేసు ,రాజశేఖర్ రెడ్డి ,కడియాల ప్రకాష్ ,అన్వేష్, జగన్, తిరుపతి ,త్రినాథ్ రెడ్డి, ఢిల్లీ, ప్రేమ్ కుమార్ ,సయ్యద్ సుల్తానా, బెహరా కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# మంచి జీవన శైలితో మూత్రపిండాల వ్యాధి దూరం

**మందస, మార్చి 12(వార్త):** ప్రపంచ మూత్ర పిండాల వారోత్సవాలలో భాగంగా మందస మండలంలోని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో అపోలో డయాలసిస్ ఆధ్వర్యంలో మూత్రపించాల అవగహన సదస్సునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీహెచ్ సీ సూపరిండెంట్ డాక్టర్ ఉప్పాడ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధి భారీనా పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న రక్త పరీక్షలు ప్రతి ఆరు నెలకి చేయించుకోవాలన్నారు. అవసరాన్నిబట్టి తగు వైద్యం తీసుకోవాలని సూచించారు. హస్పిటల్ అందుబాటులో ఉన్న డయాలసిస్ రోగులకు సీకేడీ మందులను అందుబాటుతో ఉంచామన్నారు. అవకాశానికి ఉపయోగించుకోవాలని కోరారు. అపోలో డయాలసిస్ మెడికల్ అధికారి డాక్టర్ వి. బ్రహ్మర్షి మాట్లాడుతూ మంచి ఆహర పదార్థాలు, అలవాట్లు వలన మూత్ర పిండాల వ్యాధి సమస్య నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. సెంటర్ మేనేజర్ అనిల్ స్వరూప్ మాట్లాడుతూ షుగర్, బిపి నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. ప్రతీ నెల జీఎఫ్ఆర్(కిడ్నీ పరీక్ష) చేసుకోవాలని, వైద్యులు సలహ మేరకు మాత్రమే నొప్పి నివారణ మందులు, యాంటి బయాటిక్స్. మందులును వాడుకోవాలని, డాక్టర్ సలహాలు తప్పకుండా తీసుకోవాలన్నారు. మద్యం, ధూమపానం మానుకోవాలని, చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని కోరారు. స్టాఫ్ నర్స్ పైల రేఖ ముట్లాడుతూ ప్రస్తుతం సీహెచ్ సీలో ప్రభుత్వ-ప్రవేట్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న అపోలో డయాలసిస్ క్లినిక్ లో 12 దయాలసిస్ మిషన్స్ అందుబాటులో



ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, అపోలో డయాలసిస్ క్లినిక్ స్టాఫ్ నర్స్ రామకళ్యాణి, దివ్యప్రియ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డేపల్లి ఆశయాలను కొనసాగిద్దాం

**పలాస, మార్చి 12(వార్త):** దివంగత ఎంపీ, సీనియర్ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, డాక్టర్ జీవితేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావులు అన్నారు. బుధవారం బొడ్డేపల్లి 102వ జయంతి సందర్భంగా కాశీబుగ్గ కేటి రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సార్వత్రిక ఎన్నికలు 1952 నుంచి 1984 ఏడవ లోకసభ వరకు శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ నుంచి మొదటిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొనసాగారన్నారు.మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అలాగే కర్నూలు ఆ తరువాత హైదరాబాద్ రాజధానులుగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన పార్లమెంటు సభ్యునిగా పనిచేశారని, దేశంలో ఐదుగురు ప్రధాన మంత్రులైన పండిట్ జవహర్లాల్ నెహ్రూ, గుల్జారి లాల్ నంద, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ,



రాజీవ్ గాంధీ ల వద్ద సుదీర్ఘకాలం ఎంపీగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. యావత్ దక్షిణ భారతదేశంలోనే సీనియర్ పార్లమెంటు సభ్యులు ఆయనేనని,ఉమ్మడి రాష్ట్రంలో సీనియర్ బీసీ పార్లమెంటేరియన్ మరియు ఉత్తరాంధ్రలో ఉన్న బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేసింది, జిల్లాలో పారిశ్రామికీకరణకు పునాదులు వేసింది, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టించి జిల్లాకు సాగునీటిని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. దేశంలో సహకార రంగంలో నాలుగు చక్కెర పరిశ్రమలు మంజూరు అయితే అందులో ఒక చక్కెర పరిశ్రమను ఆమదాలవలసలో ఆయన కృషి వలన స్థాపించబడిందన్నారు.1972లో ఉవ్వెత్తున లేచిన జై ఆంధ్ర ఉద్యమంలో సమైక్యవాదిగా తన వాదాన్ని గట్టిగా వినిపించిన నేత ఢిల్లీ స్థాయిలో శ్రీకాకుళంకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు బొడ్డేపల్లి అని అన్నారు. దివంగత నేత బొడ్డేపల్లి ముందు, తరువాత అనే విధంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక నేత అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సనపల సింహాచలం, రోణంకి శ్రీనివాసరావు, నంబాళ్ల కోదండరావు, బమ్మిడి రాజారావు, కణితి దామోదర రావు, పైల శ్రీనివాసరావు, కవిటి సూరిబాబు, బగాధి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**పలాస, మార్చి 12(వార్త):** పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఈ నెల 15 వ, తేదీన పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలలో కేంద్రమంత్రివర్యులు కింజ రాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చ న్నాయుడు, స్థానిక పలాస శాసనసభ్యులు గౌతు శిరీష పర్యటన నేపథ్యంలో పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు బుధవారం పర్యవేక్షించారు. 15 అభివృద్ధి కార్యక్రమాలకు గాను శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. పురపాలక సంఘం పరిధిలో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలలో బందోబస్తు, ప్రోటోకాల్ ప్రాప్తికి తీసుకోవలసిన ముందస్తు చర్యలపై కూడా కాశీబుగ్గ డిఎస్పీతో సమావేశమై చర్చించారు. ఈ పర్యటనలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉదయ్ పాత్రో, వెంకటేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్లు శ్రీనివాసరావు, మోహన్, సోమేశ్వరరావు, సత్య తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు



**పలాస, మార్చి 12(వార్త):** రామకృష్ణాపురం లేఅవుట్, టిడ్కో లబ్ధిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ లో రామకృష్ణ పురం లే అవుట్ మరియు టిడ్కో ఇండ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చాయిని వెల్లడించారు. అర్బన్ లే అవుట్ లలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు, ఇసుక వంటి సమస్యల పై దరఖాస్తు చేసుకొని యున్నారని, మొత్తం 04 దరఖాస్తులు రాగా, వివిధ శాఖాధికారులతో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడి పరిష్కార మార్గాలను సూచించారు. టిడ్కో ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావలసి ఉందని అందువలన టిడ్కో ఇండ్ల కొరకై సొమ్మును డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్ తెలియ జేశారు. అర్బన్ హౌసింగ్ కి సంబంధించి స్వత స్థలాలలో మరియు లే అవుట్ల లో ఇండ్ల నిర్మాణములు చేయు వారికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## మూడోస్సారీ..!

**- కోరం లేక మరోసారి వాయిదా పడిన మున్సిపల్ బడ్జెట్ సమావేశం**

**పలాస, మార్చి 12(వార్త):** పలాస -మున్సిపల్ బడ్జెట్ సమావేశం ముచ్చటగా మూడోసారి బుధవారం వాయిదా పడింది. ఇటీవల రెండుసార్లు జరగవలసిన మున్సిపల్ సమావేశం ఎన్నికల కోడ్ తో రెండుసార్లు వాయిదా పడింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైసీపీ కౌన్సిలర్లు కొంతమంది సమావేశానికి రాకపోవడంతో కోరం కి తగిన కౌన్సిలర్లు లేనందున బుధవారం మూడోసారి వాయిదా పడింది. చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశానికి వైసిపి కౌన్సిలర్లు కొంతమంది రాకపోవడంతో కేవలం ఇరకాటం పెట్టేందుకు కౌన్సిలర్లు రాలేదని టిడిపి కౌన్సిలర్లు వాపోతు న్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం అయినప్పటికీ మహిళలు కౌన్సిలర్లును వారి ప్రతినిధుల వారికి రాకుండా చేయడంతో సమావేశం వాయిదా పడింది. తదుపరి సమావేశం చైర్మన్ ఆమోదంతో జరుగుతుందని కమిషనర్ నడిపిన రామారావు తెలిపారు. బడ్జెట్ ఆమోదానికి కౌన్సిలర్లు 2/3 వంతు హాజరు కావలసి ఉన్నప్ప టికీ, కౌన్సిలర్లు హాజరు కావడం సమావేశం వాయిదా పడింది. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నడిపేన రామారావు, గురిటీ సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, బల్ల రేవతి, శార్వాన గీత రవి, డిక్కల ఆనందరావు, సవర సోమేశ్వర రావు, తంగుడు ఆశాలత, జోగత్రివేణి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఏసీబీ వలలో బాలరాజు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 12(వార్త):** బీసీ సంక్షేమ శాఖలో అవినీతి ఉద్యోగిని ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. గతంలో ఏసీబీకి చిక్కి జైలుకెళ్లి సస్పెండ్ అయిన బాలరాజు మళ్లీ ఏసీబీకి చిక్కడం సంచలనమైంది. జిల్లా బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బాలరాజు 25 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అదికూడ తోటి ఉద్యోగుల నుంచి లంచం కక్కుర్తి పడడం గమనార్హం. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ బిసి సంక్షేమ హాస్టల్‌లో పనిచేస్తున్న కుక్, హెల్పర్ ఉద్యోగుల ఇంక్రిమెంట్ కోసం సీనియర్ అసిస్టెంట్ బి.బాలరాజు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి నుంచి 25 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు శ్రీకాకుళం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం పరిసరాల్లో పట్టుకున్నారు. సీనియర్ అసిస్టెంట్ బాలరాజును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. నాలుగేళ్లక్రితం హాస్టల్ విద్యార్థుల స్కాలర్ షిప్ మంజూరులోనూ ఇదేవిధంగా లంచం డిమాండ్ చేసి తీసుకుంటూ బాలరాజు పట్టుబడ్డాడన్నారు.




# ఘనంగా శివన్నారాయణ జన్మదిన వేడుకలు

**శ్రీకాకుళం, మార్చి 12(వార్త):** శ్రీకాకుళం నగరంలో బలగ బుచ్చి పేట ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , సామాజికవేత్త రెడ్డి చిరంజీవి తనయుడు రెడ్డి శివన్నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. బలగ,బుచ్చి పేట ప్రాంతా నికి ఎంతోమంది అభిమానులు, స్థానికులు మరియు రెడ్డి శివన్నారాయణ ఫాలోవర్స్ పుట్టినరోజు వేడు కల్లో పాల్గొని తమ అభిమాన యువనాయకుడు, యువ నేత, యువ కెరటమైన రెడ్డి శివన్నారాయణ అభిమానులు భారీ ఎత్తున తన స్వగృహానికి చేరుకొని తమ అభిమాని నాయకుడి బర్త్ వేడుకలను వేద పండితులు, పురోహితుల సమక్షంలో రెడ్డి శివన్నారా యణ.. మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆశీర్వదించిన్నారు. ఈ సందర్భంగా రెడ్డి శివన్నారా యణ మాట్లాడుతూ.. తన పట్ల అభిమానం చూపు తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసుకుంటూ..ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బలగ, బుచ్చిపేట, ఆదివారం పేట యూత్ మరియు ఆర్ఎస్ఎన్ ఫాలోవర్స్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసుకున్నారు. ప్రతి సంవత్సరం తనకు మరింత బాధ్యత పెరుగుతుందని..తన పట్ల చూపుతున్న అభిమానానికి తాను ఏమిచ్చి వీళ్ళ రుణం తీర్చు కోగలనని నిత్యం తన వెంటే ప్రతి కార్యక్రమంలోనూ తనని భాగస్వాములు చేస్తున్న తమ అభిమానులను ఎన్నటికీ మర్చిపోలేనని.. ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బలగ బుచ్చి పేట యూత్, ఆదివారం పేట యూత్, పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546